గోలకొండ పత్రిక

౧౦౩౫౦౮

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర జ్యేష్ఠ బ॥ ౩౦ శనివారము. (౨౯ జూన్ ౧౯౨౭) { సంచిక ౧౯.

దేశీయ రాజ్యములలో సంచలనము

(౧)

హిందూ దేశములో నిప్పుడు పెద్దవియు చిన్నవియు అన్నియు కలిసి సుమారు ౬౦౦ దేశీయ రాజ్యములున్నవి. వీనిచేత ఆక్రమింపబడియున్న భూభాగము మొత్తము హిందూ దేశములో మూడవ పాలు అని చెప్పవచ్చును. ఈ రాజ్యములన్నియు బ్రిటిషు ప్రభుత్వముయొక్క రక్షణను సంతము, వారిని సార్వభౌమత్వముగా నంగీకరించి కాలము గడపుచున్నవి. బ్రిటిషు ప్రభుత్వమువారి పక్షమున ప్రతి దేశీయ రాజ్యమునందును ఒక ఆంగ్ల ఉద్యోగి యుండును. ఇతనిని ,, రెసిడెంటు'' అని, కొన్ని, చోట్ల ఏజెంటు అని పిలుచుచుందురు. ఒక విధముగా ఈ ఉద్యోగి బ్రిటిషు ప్రతినిధి అని చెప్పవచ్చును. ఈయన దేశీయ రాజునకు అవసరముగా తోచినప్పుడు సలహాల నొసగు చుండును. ఈ విధముగా, బ్రిటిషు ఇండియాలో వలెగాక, దేశీయ రాజ్యములలో మూడు శక్తులు (Forces) ఉండును. (౧) దేశీయరాజు (౨) దేశీయరాజ్య ప్రజలు (౩) బ్రిటిషు ప్రతినిధి.

బ్రిటిషు ప్రభుత్వము క్రిందనుండు దేశములో వలెగాక, దేశీయ రాజ్యములందు సంచలనముండదను. కొన్నాళ్ళక్రిందటివరకు, నీకారణము వలననైననేమి, గడచిన యొక సంవత్సరమునుండి ఈ రాజ్యములలో సంచలనము కొంత ఆరంభ మైనది. ముఖ్యముగా, బొంబాయి ప్రాంతమునకు చెందినయున్న చిన్నచిన్న దేశీయ రాజ్యములందు, కొన్ని పెద్దవియందు, ఈ విషయమున ప్రయత్నములు జరుగుచున్నవి. [illegible] మాత్రము నే [illegible] రాజ్యములు కూడ క్రమముగా అనుకరించునని కొందరి యభిప్రాయము. అట్టి వానిని పరిశీలన చేయువారికి తెలియగలదు.

దేశీయ సంస్థానములను పాలించు రాజులలో ఇటీవల కొంత సంచలనము మొదలైనది. ఇటీవల సిమ్లా హిందూదేశ రాజధాని నగరమున సభచేసి కొన్ని విషయములు తీర్మానించు కొనిరట. వివరములు పత్రికలకు తెలుపబడ లేదు. చర్చలు రహస్యముగా నే యుంచబడినవి. ఈ దేశీయ రాజుల సంఘమునకు మహోన్నత వహించిన మన ప్రభువుగారు ౨౫ కోట్ల రూపాయిల అప్పుగ్రహించినట్లు పత్రికా ముఖమున చదివి యుంటిమి. ఇట్లే ఇతర మహారాజులును తోడ్పడి యుందురు. రాజులు తలచుకొనిన, రాజుల సంఘమునకు ద్రవ్య లోపము కలుగునా? వీరి సమావేశపు చర్యలలో నొకటి పత్రికలలో పడినది. అదేమనగా, ఈ సంఘమువారు ఇద్దరు విఖ్యాత ఆంగ్ల మహాశయులను (వారిలో సర్ లెస్లీ స్కాటు ఒకరు) ఇంగ్లాండున కంపిరి. వీరాంగ్ల దేశమునందలి సుప్రసిద్ధులగు న్యాయవాదుల నాలోచించి దేశీయ రాజులకును బ్రిటిషు ప్రభుత్వమునకును జరిగిన సమాఖ్య పత్రికల (Treatus) బట్టి ఎట్టి సంబంధము మున్నదో యని నిర్ణయించుకొని వత్తురు. హిందూదేశ మంత్రిగారగు బర్కెన్హెడ్డు ప్రభువుగారి దర్శనము కూడచేసి, వారితో మాట్లాడి వత్తురని తెలియుచున్నది. సుమారు సంవత్సరము క్రింద రీడింగు ప్రభువుగారు మన దీరారు ప్రాంతము విషయమున వ్రాసిన లేఖలోని యాశయములు, కొన్ని దేశీయ రాజుల పరిపాలనయందు బ్రిటిషు ప్రభుత్వమువారి జోక్యము [illegible] [illegible] దేశీయ రాజులలో [illegible] కలిగించు చున్నవని మా [illegible] [illegible] సందర్భము.

రెడ్డిబోర్డింగు విరాళములు

కొత్తాపురం గ్రామం

శ్రీయుత	మర్యాద రత్నారెడ్డి	రూ॥ ౫
,, ,,	గాలిరెడ్డి	౩
,, ,,	రామచంద్రారెడ్డి	౨
,, ,,	పుల్లారెడ్డి	౨
,, ,,	పెద్దరామిరెడ్డి	౧
,, ,,	తిమ్మారెడ్డి	౧
,, ,,	రంగారెడ్డి	౨
,,	పెదన్నగారి రంగారెడ్డి	౨
,,	కంభాలపురం పుల్లారెడ్డి	౧
,,	పునుగు రామిరెడ్డి	౧
,,	పర్వతరెడ్డి యల్లారెడ్డి	౨
,,	ఆరె రాంరావు	౨
,,	యిటుకూరు రామకృష్ణయ్య	
,,	పంతుల సాయన్న మదరిస్	౧
,,	కోమటి లక్ష్మయ్య వెంకటస్వామి	౧
,,	కుర్రెంగట్ల లక్ష్మారెడ్డి	౨

మొత్తము ౨౯

తూమాలపల్లి గ్రామం.

,,	కటకం శివనారాయణరావు, చంద్రయ్య	౫
,,	ఈశాల వెంకన్న	౩
,,	నెక్కంటి వెంకటరెడ్డి	౨
,,	కొత్తకోట పుల్లయ్య	౧

మొత్తము ౧౧

రేపంతల్లి గ్రామం సమస్థాన్ అమరచింత

శ్రీయుత	వెంకటరెడ్డి మొకద్దం	రూ॥ ౫
,,	కొండు పుల్లయ్య సావుకారు	౩
,,	కొండు శేషయ్య సాకి	౨
,,	భీమయ్య సాకి	౧
,,	[illegible]	౨
,,	కోలాల్ వెంకటయ్య	౨

శ్రీయుతులు లాల్ చిన్నరామయ్య ౧
,, కలాల్ పెద్దరామయ్య ౨
,, కుంట వీరయ్య సా॥ ౧
,, అయ్యపురెడ్డి ౧
,, నాగయ్య సా॥ ౧

మొత్తము ౬

మిర్యాలపల్లి గ్రామం

,, రాయిరెడ్డి రెం॥ రు॥ ౫
,, యాటబోయిన గొల్లపల్లి సాహుకారు ౩
,, సుతారు నాగయ్య ౧

మొత్తము ౯

,, ... రెడ్డి ౪
,, ... రెడ్డి ౨
,, ... రెడ్డి ౨
,, కంచికేవ్వపల్లి ... రెడ్డి ౨
,, కంచికేవ్వపల్లి లక్ష్మిరెడ్డి ౨
,, తాటిపాముల బుచ్చిరెడ్డి ౧
,, పుల్లారెడ్డి తాటిపాముల ౧

మొత్తము ౧౪

... గ్రామం

,, ... చిన్నారెడ్డి రు॥ ౨
,, ఆత్మకూరు బాలరెడ్డి ౨

శ్రీయుత ఆత్మకూరు అయ్యపురెడ్డి ౧
,, ఆత్మకూరు రాయిరెడ్డి ౧
,, చెన్నాలింగయ్య సా॥ ౧
,, కలాల్ పూరెన్న ౧

మొత్తము ౪

వెంకటాపురం గ్రామం

,, కొండ రామిరెడ్డి రు॥ ౨
,, కొండ వెంకటరెడ్డి ౨
,, కొండ పుల్లారెడ్డి ౧
,, కొండ రాయిరెడ్డి ౧

మొత్తము ౬

,, రామాపురం ... రు॥ ౧
,, రంగాపురం పట్వారి నర్సింగరావు ౨
,, బయినేని చంద్రారెడ్డి ౩

మొత్తము ౧౮

పై దాతలకును, విరాళముల కై కృషి సలిపిన ... ... కృతజ్ఞతా వందనము లర్పించుచున్నారము.

ఇట్లు,
... రెడ్డి
గోల్కొండ పత్రిక.

నిజాం రాష్ట్ర ఆదాయ వ్యయపట్టిక

[౧౩౩౮ ఫసలీ]

మొత్తమాదాయము	767. 92 లక్షలు.
భూమ్యాదాయశాఖ	5 లక్షలు.
అటవీ ,,	4¾ ,,
సుంకముల ,,	6⅓ ,,
ఆబ్కారీ ,,	8⅜ ,,
ఆర్థికశాఖ	13¼ ,,
మొత్తము ఖర్చు.	965. 26 లక్షలు.
భూమ్యాదాయశాఖ	1½ లక్షలు
సుంకములశాఖ	1⅔ ,,
ఆబ్కారీ	3½ ,,
సైన్యము	8½ ,,
కోర్టు	1½ ,,
పోలీసు, జైలు	4½ ,,
విద్యాశాఖ	6½ ,,
కాపలకీశ్వ.	1 ,,
...	1 ,,
నిలవ	58· 11 లక్షలు.

నల్లగొండ జిల్లా ఆంధ్రసభలు

న్యాయమూర్తులు (౧) నవాబు మిర్జాయార్ జంగు బహాదురు (౨) నవాబు సిరాజ్ యార్జంగు బహాదురు

మహా ఘనతవహించిన శ్రీనిజాంప్రభువుగారి ఫర్మాను కేవలము రాజకీయసభలకే వర్తించును. విద్యావైజ్ఞానిక సభలకును వర్తించదు.

గ్రంథాలయ సభలనాపు విషయమున నల్లగొండజిల్లా న్యాయాధికారి తీర్పు రద్దుచేయ బడినది.

న్యాయాధికారులకు సభలను జరుపువిషయమున ఆజ్ఞనిచ్చుటకుగాని ఇవ్వననుటకుగాని అధికారము లేదు.

గ్రంథాలయ వార్షికోత్సవ సభల విషయమున జిల్లా తాలుక్దారుగారు మెజిస్ట్రేటుఆజ్ఞను పొందవలయునని చేసిన సూచన నిష్ప్రయోజనముగా ఎంచబడవలసినది

ఏవిషయమునైనను రాజకీయముగను, రాజకీయేతరముగను చర్చింపవచ్చును. సభలలో ఉపన్యాసములు జరుగని దేవిషయము రాజకీయమా కాదాయని నిర్ధారణచేయుట కష్టసాధ్యము.

నకలు జిల్లా ముత్తఫికా అదాలత్ ఆలియా సర్కారాలీ ౧ అమర్దాదు ౧౩౩౯ ఫ॥ నెంబరు మెంకి స్తమా ౧౧౨౧౨౩౯ ఫసలీ రిజిష్టరు నెం॥ ౭ సేశాస్త్రిగాని ఫౌజ్దారీ మురుజూలి ౨౬ షహా రేవరు ౧౩౩౯ ఫ॥

(మొహరు.)

౧. శేషాద్రిరావు వల్దు సోమాజీ

౨. వెంకటరంగరావు వల్దు తిరుమలరావు

౩. కోన్నేశ్వరరావు వల్దు మల్లయ్య

౪. వెంకటరామ నరసింహారావు వలు లక్ష్మీనారాయణరావు

బవకాలత్

మౌల్వీ మహమ్మదు అస్గర్ సా॥ బి ఏ బారిస్టరు పండిత కాశీనాథ్ వైద్యగారు ఎం ఏ ఎల్ ఎల్. బీ వాకులు

బనామ్ ...

సర్కారాలీ ... గానివారే బవకాలత్ మౌల్వీ ముర్తూజాఖాన్ సా॥ వకీలు సర్కారు

అభియోగము

నల్లగొండ జిల్లా గ్రంథాలయముల వార్షికోత్సవసభ జరుపువిషయమున నిషేధపుటుత్తరువు.

నల్లగొండ మెజిస్ట్రేటుగారు మౌల్వీ సయ్యదు ఫిదాహుసేన్ సా॥ ౧౩౩౯ ఫ అమర్దాదు ౧౦వ తేది గ్రంథాలయ వార్షికోత్సవము జరుపుటకు ప్రభుత్వసభ అంగీకారము పొంద వలయుననియు, సభవారి అంగీకారము పొందనంతవరకు వార్షికోత్సవము నాపవలయునని ఆజ్ఞనిచ్చిరి.

వారి తీర్పుపైన ఉన్నతన్యాయ సభయందప్పీలు చేయబడినది.

౧౩౪౦ హి. మొహర్రం ౨౬ తేది శ్రీ నిజాం ప్రభువుగారు రాజకీయ సభలును, లేక రాజకీయ పర్యవసానములు కలుగు సభలును, ప్రభుత్వ సభ అంగీకారము పొందనిది జరుప గూడదనియు, ప్రభుత్వ సభవారు అనుజ్ఞనిచ్చుటకుపూర్వము తమ(ప్రభువుగారి) ఆజ్ఞపొందవలయుననియు, ఆసభలయొక్క కార్యక్రమము ముందుగనే ప్రభుత్వ సభవారికి చూపించవలయునని యు, ప్రభుత్వ సభవారా కార్యక్రమము నంగీకరించనిది అమలు చేయకూడదనియు, గైరు మామూలీ జరీదా ద్వారా ప్రకటించి యుండిరి. ప్రకటన [జరీదా] ౧౩౩౦ ఫ ఆబాన్ నెల ౯వ తేది ప్రచురింపబడినది. నల్లగొండ యందొక గ్రంథాలయమున్నట్లు తెలియు చున్నది. అది ౧౩౩౮ ఫ సం॥మున అప్పటి తహ్సీల్ తాలుక్దారు యాజమాన్యమున స్థాపింపబడియుండెను. దీని వార్షికోత్సవము ౧౩౩౯ అమర్దాదు ౨౯, ౩౦ తేదులయందు జరుపుటకు నిశ్చయింపబడెను. గ్రంథాలయ సభ్యులు ౧౩౩౯ అమర్దాదు నెల ౧౫ తేదీ నల్లగొండ జిల్లాన్యాయ స్థానమునకే గ్రంథాలయ వార్షికోత్సవములు జరుపుటకు ఆజ్ఞఅవసరములేదు అట్టుండియు జిల్లా తాలుక్దారుగారు మెజిస్ట్రేటు ఆజ్ఞ పొందవలయునని చెప్పిరి కాన ఈ ఆంధ్ర సరస్వతీ ఆంధ్ర భాషానిలయ వార్షికోత్సవము జరుపుట కనుజ్ఞనొసంగవలయు"నని దరఖాస్తు నిచ్చిరి మెజిస్ట్రేటు పోలీసు మొహతెమీమును సంగతులు తెలుపుటకు వ్రాసిరి. అమర్దాదు ౧౦వ తేది మెజిస్ట్రేటు "వార్షికోత్సవ కార్యక్రమము జరుపుటకనుజ్ఞ యిచ్చినను ఇంతవరకు పంపలేదు కాన ప్రభుత్వ సభ ఆజ్ఞపొందునంతవరకును ఈసభ జరుప గూడ" దని ఆజ్ఞాపించిరి. ఈ ఆజ్ఞాపత్రము పోలీసు మొహతెమీమునకు పంపబడెను తరువాత దీనిఅమలు జరుపబడె ను. అమర్దాదు ౧౭వ తేది గ్రంథాలయ సభ్యులగు వెంకటరంగారావు, శేషాద్రిరావు మొదలగు వారు వార్షికోత్సవము అమర్దాదు ౨౯వ తేది జరుగుననియు, రాజకీయ విషయములలో ఈసభ కేలాటి సంబంధము లేదనియు, విద్యా విషయములే చర్చింపబడుననియు, మత విషయములు చర్చింపబడవనియు, కనుక సభ అ ప్రచుర చేయుటకై నిచ్చిన ఆజ్ఞ తీసివేయ వలయునని యు, దరఖాస్తునిచ్చిరి. ఈ దరఖాస్తు పైన మెజిస్ట్రేటు దరఖాస్తు యిచ్చినవారు పంపిన కార్య క్రమము సంపూర్ణముగ లేదనియు, ఇంతియకాక ఉపన్యాసకులలో నొకరు ఉపన్యసించు బడ కిష్టపడ లేదనియు కనుక ఆజ్ఞ పొందుట ముఖ్య మనియు, ఆజ్ఞాపించిరి మెజిస్ట్రేటుగారి యీ ఉత్తరువు పైన ఉన్నత న్యాయస్థానమున అప్పీలు చేయబడి నది ఏ సభ జరుపుట కొరకు యీ కొరవాయి జరి గినదో అది జరుగవలసి యుండినతేదీ ౧౩౩౯ ఫ అమ ర్దాదునెల ౨౯ నేడు అమర్దాదునెల ౧ తారీ ఖు సుమారొక సంవత్సరము గడచినది ఈ ప్రత్యేక సభకు సంబంధించి సంతవరకు ఆకాలము గడచిపోయి నది అయినను దరఖాస్తుదారులు తమ హక్కుల గూర్చి యును ముందు జిల్లా మెజిస్ట్రేటులకు అభిప్రాయ భే దములుండకుండుటకును, అభిప్రాయము తెలుపుటకై కోరుచున్నారు. మా అభిప్రాయమున నిజాం ప్రభువు గారి ఫర్మానులోని నిర్బంధనములను విద్యా ప్రబోధము కలిగించు రాజకీయేతర సభలు ప్రబలుసమావేశ ఎరచిన అట్టి సభల విషయమున వానిని అనువర్తింపనె యుట ఫర్మాను అభిప్రాయము గాదు ఈ విషయమునందు కొందరేమి కలిగినది దరఖాస్తు లిచ్చినవారు మొద ట సభ జరుపుటకు సెలవును గోరుచు మేజిస్ట్రేటు వద్దకు తామే వెళ్లిరి తాలూకదారు వారినా ప్రకారము ఆజ్ఞ పొందియుండినందున నట్లు చేసితిమని వారు చెప్పుచున్నా రు. ఆ సభను రాజకీయ విషయములతో సంబంధమే లేని యెడల తాలుక్దారు శాసించిన విషయము నిష్ప్ర యోజనముగ నుండి యుండును. మెజిస్ట్రేటు పోలీసు వారి రిపోర్టు తెప్పించెను. వారు గ్రంథాలయ సభ్యు లతో జరిపిన విచారణ వలన పత్రికా సంపాదకులగు డాక్టరు బద్దిరాజు సీతారామరావు "పత్రికా ప్రచా రము" గూర్చియు, పండిత హనుమంతరావు వకీలు "ఆంధ్రోద్యమము" గూర్చియు, బూర్గుల రామకృష్ణా రావు బి. ఏ. ఎల్ ఎల్. బి. "జాతీయత" గూ

ర్పియు. ఉపన్యసించెదరనియు, ఈ సభకు వామన నాయకు గారధ్యక్షులుగా నుండెదరనియు తెలియ వచ్చినది. వామన నాయకు గారిని గూర్చి వారు హైదరాబాదు యొక్క రాజకీయ నాయకులని వ్రాయబడి నట్లు పంపుగ సందర్భమున తెలుపబడినది. పోలీసువారి రిపోర్టు నిజమగునో ఈ సభయందు రాజకీయ లక్షణములే లేకపోవుచున్నది. ఇట్టి సమావేశముల అనుభవము గలవారు కొందరు ఇందులో ఉపన్యాసములో కొంతవరకు రాజకీయ విషయములు లేకున్నను గ్రహింప గలరు. అయినను పై విషయముల గూర్చి చెప్పినపుడు కేవలము విద్యా విషయములనే నుచ్చరించినను రాజకీయ విషయముల గూర్చి యెంతమాత్రము నుండదు. కొన్ని ఉపన్యాసములు జరుగుటకు పూర్వము సభ రాజకీయములకు సంబంధించినదా లేదా తెలిసికొనుట కష్టసాధ్యము. పోలీసుల విషయమున రిపోర్టు చేయువారు ఎల్లప్పుడు తమ అభిప్రాయముల (అట్టి) సందర్భములను బట్టి నిర్ణయించెదరు. ఇట్టి ఉపన్యసించు వారి చరిత్రయు, ఈ సభ జరుపుటయందు గల యుద్దేశము ఉత్సాహములను దృష్టియందుంచి సభ రాజకీయములకు సంబంధించినదా కాదా యని చెప్పవచ్చును. ఇన్ని సంగతులుండగా మెజిస్ట్రేటు శాసనముపూర్వ్య ననుసరించి ఈ విషయమున ఆయన జరిపిరో నాకు సందేహముగానున్నది. ప్రభువుగారి ఫర్మానుకు వ్యతిరేకముగ సభ సమావేశ పరచినచో అట్లు చేయుట శాసన విరుద్ధమైన కృత్యమగును. ఆ విషయము మెజిస్ట్రేటు యెదుటకు విచారణకు వచ్చిన యెడల నేరము రుజువైనచో శిక్షనొసంగ వచ్చును. కాని ముందుగానే ఇందులో జోక్యము కలిగించుకొను అధికారము మెజిస్ట్రేటునకు ఏరీతి గలదో ఈ మిసలు వలన తేటపడుట లేదు. శిక్షాస్మృతియందు యెనిమిదవ అధ్యాయము "శాంతిస్థాపనము" సంగ్రహము తొమ్మిదవ అధ్యాయము "అక్రమపు గుంపులు" పదియవ అధ్యాయము "ప్రజాశాంతికి బాధ కలిగించుట" అను విషయములున్నవి. పై అధ్యాయములందు గల విషయముల గూర్చి మెజిస్ట్రేటుకు ఆ శాసనముల ననుసరించి ఆజ్ఞాపించు అధికారము కలదు. పై పరిస్థితులు కలుగనంతవరకు మెజిస్ట్రేటు జోక్యము పుచ్చుకొనకూడదు. పోలీసువారు ముందే జాగ్రత చేయకూడదని మా అభిప్రాయము గాదు. పోలీసువారి ఏర్పాట్లు వేరు, న్యాయస్థాన కార్యము వేరు. కనుక యీ విషయమై మా పై అభిప్రాయము తెలుపుట అవసరమాయని వ్రాయుచున్నాము. పైన తెలుపబడినట్లు ఈ సభ జరుగక నిలచిపోయి సుమారొక సంవత్సరమగుచున్నది; కనుక నేడీయన ఆజ్ఞనిచ్చుట అనవసరము. ఇంతియే కాక అట్టి ఆజ్ఞ లిచ్చుటకు మాకధికారము లేదు. మా యీ అభిప్రాయముతో మిసలు జిల్లా న్యాయస్థానమునకు పంపవలెనని. దీని నకలును ప్రతి ప్రాంతీయ సంబంధ మిసల్ గాను లో చేర్చవలెనని. (ఇది మూల్యమేటు సక్రమ మిసలు)

నవాబు మిర్జాయార్ జంగ్ బహదూరు
ప్రధాన న్యాయమూర్తి సంతకము.

ప్రధాన న్యాయమూర్తి గారీ విషయమై తగు విధమున చర్చించియున్నారు. ప్రభువుగారి ఫర్మానుయందు సూచింపబడిన సభల సమావేశ పరచుటగూర్చి యే ఆజ్ఞ గావింప బడియున్నదో దాని సంబంధమున మెజిస్ట్రేటుల కెంతవరకు గలదు అనునది ప్రశ్న. సమావేశము గావించు ప్రకటించు ఏదేని యొక సభ అట్టి సమావేశమునకు సర్కారువారి అంగీకారము అవసరమగునట్టి రాజ్యాంగ విషయికమగు లక్షణము కలిగియున్నది. లేదా యని పరిష్కరించుట నా మెజిస్ట్రేటుకొసంగబడిన క్లిష్టమైన పనియయియుండును. సభ సమావేశపరచువారే దానికి బాధ్యులు. రాజకీయ సభలు ప్రభుత్వము వారి ఆజ్ఞపొందక సమావేశ పరుపబడినచో వారలు ప్రభువుగారి ఫర్మానును ఉల్లంఘించినందునకు ఫలము ననుభవింతురు. అట్టిసభ రాజకీయములతో సంబంధము లేక దాని యుద్దేశములు ఇతర విషయములను గూర్చియున్నచో మెజిస్ట్రేటు ఆజ్ఞపొందుట నిష్ప్రయోజనము. న్యాయస్థానమందు శాసనప్రకారము చర్య జరుగనంతవరకు మెజిస్ట్రేటులు ఏ సభ జరుపుటకు ఆజ్ఞ యివ్వవలయునా వలదా యను విషయము తీర్మానింపకూడదు. నేను ప్రధాన న్యాయమూర్తి గారి తీర్పుయొక్క ఫలితముతో యేకీభవించుచున్నాను.

నవాబు నవాబ్ యారుజంగు బహదూరు
సంతకము

వివిధ విషయములు

అమెరికా వారి ఆదాయము

యునైటెడ్ స్టేట్సు అమెరికా వారి ఆదాయము ౧౯౩౬ లో ౬౩౦౦ కోట్ల పౌండులు (పౌండు అనగా సుమారు మన ౧౩ రూపాయిలు) ధనవంతుల ఆదాయము హెచ్చినది; కాని కార్మికుల రా. డినందే మాత్రము హెచ్చలేదట.

గ్రామములను మరువకుడు

మృణాళకాంతబోసు గారు యువజనసంఘ కార్య క్రమము నిర్ణయించు సమయమున నాయకు లెల్లరును నగరములందే ప్రచారము చేయుచున్నారు. గృహనిర్మాణమునకై పునాది బాగున్నచో కాని గోడలు కట్టి నిలువజాలము. స్వయం కృషిపై ఆధార పడియున్న గ్రామ వాసులను మరువకుడు గ్రామస్థులకు తగు బోధచేయుట విద్యావంతుల విధి విధాయకము అని నుడివిరి.

ఢిల్లీలో హిందూ మహమ్మదీయైక్యత

అన్ని సంఘముల ఐక్యతకై ప్రతి సంఘము వారును నొక ప్రతినిధిని ఎన్నుకొని పంచాయతీ బోర్డు యేర్పరచు చున్నారు. మొహర్రము పండుగకు పూర్వమే వీరు తమ పనిని సాగించెదరు.

అసెంబ్లీలీడరు

రాజ ప్రతినిధిగారు సర్ బాసిలు బ్లాకెటు గారిని సర్ అలెగ్జాండరు మడ్డిమెన్ గారి తరువాత నాయకునిగా నియమించిరి

దక్షిణాఫ్రికా

ఇండియన్ బిల్లు రెండవ ఆమోదనపై డాక్టరు మలన్ గారు పూర్వపు నేరములన్నింటిని క్షమించుచు ముందిట్టి చర్యలను చేయమని భారతీయులు నమ్మకము కలిగించవలెనని చెప్పిరి. శ్రీనివాస శాస్త్రిగారిని సెంతయో ప్రశంసించిరి. ఆండ్రూసుగారు శాస్త్రిగారిని కలుసుకొనుటకు ప్రిటోరియాకు వెళ్లిరి ఇండియా ఒడంబడిక పట్ల అందరును సమ్మతి జూపుచున్నారు. ఇది అమలు జరిపెదరని ఆండ్రూసుగారు వ్రాయుచున్నారు

రాయలు కమీషన్ అధ్యక్షులు

రోనాల్డుషే ప్రభువు స్కాట్సు గార్ల పేర్లను భారత దేశ సంస్కరణములను విచారణ చేయుటకు నియమించబడు రాయలు కమీషన్ అధ్యక్షత పదవికై సూచించ బడినదని తెలియుచున్నది.

అల్బేనియా యూగోస్లావు తగవు

ఈ రెండు రాజ్యముల మధ్య వ్యవహారములు చెడినవి. మే ౩౧ తేది [illegible] యూగోస్లావు [illegible] ని దౌత్యతో [illegible] ఈ తగవును పరిష్కారము చేసికొన వలెనని ఇతర ప్రభుత్వములు వారికి ప్రోత్సహించుచున్నారు ఈ సూచన [illegible] మరింత [illegible]

చీనా పరిస్థితులు

సింగాపూర్లో ప్రతికూల బ్రిటిష్ బహిష్కరణము తీవ్రముగ జరుగుచున్నది. చీనా నాయకుల రాయబారములు చెడినవి. హాంకోలో దుకాణములు మూయబడినవి

పట్టుకోహాలి సత్యాగ్రహము

జూన్ ౨౮ తేదివరకు ఈసత్యాగ్రహ మారంభమై ౨౦౦ రోజులయినది. ఇంకను అరెస్టులు జరుగుచున్నవి. కలకత్తా, మైమను సింగునుండి వాలంటీరు దళములు వచ్చినవి. కొందరు యుత్సాహ వంతులగు యువకులుకూడ చేరిరి. నాలుగు వాలంటీరు దళముల విచారణ న్యాయస్థానము యందు జరిగినది అందరికిని నాలుగు నెలల శిక్ష నొసంగబడినది. సత్యాగ్రహ సంఘ కార్యదర్శి వాలంటీరుల కొఱకును, ధనము కొఱకును విజ్ఞప్తి చేయుచున్నారు.

సుభాష చంద్రబోసు

వీరు క్రమముగ ఆరోగ్యము బొందుచున్నారు. గృహమునందు ఇటునటు తిరుగులాడుటకు వైద్యులు ఆజ్ఞయిచ్చి యున్నారు. ఆరోగ్యస్థితి బాగుగానున్న ఒక వారమురోజుల పిదప సాయంత్రము షికారుకు కూడ పోవుట కనుజ్ఞ నొసగబడును

భూరి దానము

శ్రీమతి మనోరమలీలగారు కర్వేగారి మహిళా విశ్వ విద్యాలయమునందు పట్టభద్రురాలయిరి. ఈమె తన ౨౦ వేల రూపాయిల ఇస్టేటు పై విశ్వ విద్యాలయమున కొసంగిరి. తన వివాహ సందర్భమున రు ౬౫౦౦ లు కూడ నిచ్చిరి.

నాగపూరు

ఇచటి పోస్టుమాస్టరు తంతి వార్తలు జాతీయ పత్రికలకు పంపుటకు నిరాకరించెనట.

చింతామణిగారి సూచనలు

హిందూ మహమ్మదీయ అల్లరులు జరుగకుండ ప్రభుత్వమువారు మెజిస్ట్రేటుల నప్పచెప్ప వలయునని యు, అవి జరిగినచో వారు పరిపాలనమునందసమర్థులని తేలుననియు, ప్రభుత్వమువారు సూచించ వలయునని చింతామణిగారు సెలవిచ్చిరి. సైన్యము, పోలీసు దళము హెచ్చించిన అల్లరులు తగ్గజాలవనివారు అభిప్రాయ పడుచున్నారు

మద్రాసు ప్రభుత్వ ముత్తరువు

మహాత్మా గాంధిగారి "ఖాదీనిధి" కి విరాళము లొసగ కూడదని చెన్న రాజధాని ప్రభుత్వము వారుత్తరువు చేసిరి. ఏలయన అఖిలభారత తంతుకార సంఘము జాతీయ మహాసభతో సంబంధము కలిగి యున్నదట. గాంధీగారు రాజకీయ సంస్థలతో సంబంధ మెందలుకొని తంతుకార సంఘము స్థాపించినపుడు ఇట్టి యుత్తరువు ప్రభుత్వము జారీ చేయుట కడుచిత్రము.

విదేశవస్త్ర బహిష్కరణము

కమిటీ వారి వాలంటీరులు విదేశవస్త్రముల బహిష్కరణ ప్రచారము సాగించుచున్నారు. ముఖ్యముగ బ్రిటిషువస్త్రముల నెందటు బహిష్కరించ వలయునట.

ముషీరాబాదు ఖాన్గీపాఠశాల.

(ప్రత్యేక విలేఖరి)

నగరమునకు సమీపముననున్న ఈ గ్రామములో సుమారు (౨౫) వత్సరములనుండి యొక తెలుగు పాఠశాల యున్నది. దీని కిప్పుడు శ్రీయుత నాగభూషణ రావుగారను ఉపాధ్యాయుడు (గుంటూరుజిల్లా వాస్తవ్యుడు) గ్రామస్థుల కిష్టమైన విధమున చక్కగా నడుపుచున్నాడు. సుమారు రెండు నెలల క్రింద ఈ గ్రామమునకు సమీపముననున్న జమిస్తాను పురప్రతహానియా సర్కారీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యదు మహమూదు సాహెబ్ గారు నాగభూషణ రావు గారికి ఈ క్రింది శ్రీముఖమును పంపిరి

నిషాన్ ౧౭౩ తారీఖు ౧౫ అమర్దాదు ౧౩౩౬ ఫ.

ఈ క్రింది విషయములలో త్వరగా జవాబు వ్రాయవలయును. మరియు మీ విషయములో పై మహకమాలో ఎందుకు కొఱ్రవాయి జరుప కూడదో కారణములు తెలుప వలయును.

౧ మీరు స్థాపించిన ఖాన్గి పాఠశాల విషయములో సర్కారు వారినుంచి బాజాప్తా సెలవు పొందియున్నారా?

౨. సర్కారు వారిదగు జమిస్తాను పురప్రతహానియా పాఠశాలలోని అనేక బాలురను బుజగించి, సెలవులేకుండ, తెలియజేయకుండ మీరు మీ పాఠశాలలో చేర్చుకొని నారు, ఇందునకు కారణమేమి?

౩. సర్కారి పాఠశాల విషయమున మీరు అవమాన కరములగు భాష నుపయోగించుచు, ప్రజలలో దుర్భావములను కలిగింప ప్రయత్నించియున్నారు మరియు మీ పరదేశీయ భావములను వ్యాపింపజేయ సమకట్టినారు. దీనికి కారణమేమి?

దీనికి నాగభూషణ రావుగారి జవాబు. నిషాన్ ౨౫ తారీఖు ౧౭ ఖుర్దాదు ౧౩౩౬ ఫ

వారే యేవిషయములలో నన్నుగూర్చి షికాయతు చేసినారో అవి నిజమైనవి కావు. న్యాయశాస్త్రరీత్యా మీకునన్ను జవాబడుగు అధికారములేనే లేదు మీ పాఠశాలలో బాగుగా చదువు చెప్పినచో ఇప్పటి బాలురు సికింద్రాబాదు నగరమునకుపోయి చదువు కొనవలసిన పనియుండదు. ముందు ఇటువంటి అక్రమమైన షికాయతులు చేయుట మంచిదికాదు.

ముషీరాబాదులో ఈఖాన్గి పాఠశాల, ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయబడిన నాటినుండి స్థాపితమై యున్నది. నేటికి సుమారు (౨౫) ఏండ్లు గడచినవి ఈ బడిని గ్రామస్థులంతా మే స్థాపించినారు ఎందుకు స్థాపించినారో గ్రామస్థుల విచారించవలెను. నగరము, సికింద్రాబాదు, చుట్టుపట్టుల ప్రతిచోటను ఖాన్గి పాఠశాలలు ఉన్నవి. ఏవియు (సర్కారువారి) సెలవుపొంది యుండలేదు. అదేవిధముగ ఈపాఠశాల విషయమున కూడ సెలవుపొందలేదు.

దీని తరువాత ప్రధానోపాధ్యాయుడు మరల నేమియు వ్రాయలేదు. కాని పోలీసు అమీను, పలుమార్లు నాగభూషణ రావుగారిని పిలిపించి బడి మూసివేయ వలసినదని తొందర పెట్టినందున, ఆయన విసిగి తుదకు అలీజనాబు కోత్వాలుసాహెబ్ గారివద్ద దరఖాస్తు పెట్టుకొని నిర్బాధముండి విముక్తుని చేయవేడిరి. న్యాయమార్గులగు శ్రీ కోత్వాలు సాహెబ్ గారు ఈవిషయమున సదరు అమీను సాహెబ్ గారినుండి రిపోర్టును కోరినారు. ఈ విషయమున పరిష్కారమగు నంతవరకు ఖాన్గి పాఠశాలలో జోక్యము పుచ్చుకొన వలదని క్రిందియుద్యోగస్థుల కాజ్ఞయిచ్చి యున్నారు. ముందేమి జరుగునో చూతము.

గోలకొండ పత్రిక
ప్రభవనామ సంవత్సర జ్యేష్ఠ బ॥ ౩౦
బుధవారము

నల్లగొండ జిల్లా ఆంధ్ర సభలు

హైకోర్టుతీర్పు

౧

గత వర్షమున అమర్దాదు నెలలో నల్లగొండ జిల్హా (నూతనస్త్రీలు) వలన అపివేయ బడిన నల్లగొండ, సూర్యాపేటల గ్రంథాలయ వార్షికోత్సవ సభల విషయమున ౧ అమర్దాదు ౧౩౩౬ ఫ. నాడు మన హైకోర్టు చేసిన తీర్పుయొక్క అను వాదము వేరొకచో ముద్రితమై యున్నది.

గడచిన యొక సంవత్సరమునుండి, ప్రైవేటు సభలకు సంబంధించిన మష్రూతఫ్రేహ దేశీయు లనేకాక ప్రజాహితమును ప్రభుత్వహితమును కోరువారు సంకటమైన విచారమున్నట్లు జేసి యుంచినది. మహాఘనత వహించిన మన ప్రభువుగారి గత మొహర్రము ౧౩౪౦ హిజ్రీనాటి ఫర్మాను విద్యా వైజ్ఞానిక సభలకొరకు ప్రభువుగారి స్వాంతజ్ఞ అవసరమని పక్షించుచున్నదా, లేకపోయిన అధికారులకు ఫర్మాను శబ్దములను గూర్చి కలుగుచున్న పొరపాటువలన ఆందోళనము పలువురి మనస్సుల నంచలింప జేసినది. అతిజాగ్రత్తగల అధికారుల మాట చెప్పవలసిన పనియే లేదు. వారి దృష్టికి ఫర్మాను ప్రతిసభ విషయమునకు వర్తించు చున్నట్లు కనపడెను. గడచిన ఆర్డిబెహిస్తులో జనగామయందు గ్రంథాలయసభా మున సమావేశ పరుపబడిన సభను పోలీసు వారాపివేసిరి. ఆంధ్రజన కేంద్రసంఘ కార్యదర్శియగు మాడపాటి హనుమంతరావుగారి విషయమున కొత్వాలి నాజిము గారికి దరఖాస్తు ద్వారా నివేదించుకొనగా వారు తమకు రావుగారికిట్లు వ్రాసిరి:—

You will note that with in it's (Farman's) prouisions are included all meetings which likely to produce any political conceqeuences... ......In these circomst ances......... Director general is not prepared... ....to limit the desertion of local Officers...... (9-5-27)

[దీని (ఫర్మాను) లోని నియమములలో రాజ్యాంగ విషయక ఫలితములను కలిగించ గలవని తోచు సభలన్నియు చేరియున్నవి. కనుక నాజిము కొత్వాలి స్థానికాధికారుల వివేచనకు హద్దులు ఏర్పరుప సంసిద్ధుడు గాలేడు].

ఈ విధముగ ఫర్మానునకు విపరీతమగు అన్వయ మేర్పడెను. గ్రంథాలయ సభలు, ఇవియది యననేల అధికారుల కిష్టముకాని ప్రతిసభయు ఆపబడుటకు ఫర్మాను శబ్దము లు సహకారులుగా నలుపబడెను. ఇట్టి ఫర్మానును సాకల్యముగా బరిశీలించి మన న్యాయ మూర్తులు "మాయభిప్రాయమున శ్రీవారి ఫర్మాను రాజ్యాంగవిషయిక సభలకే వర్తిం చునుగాని విద్యావిషయములకు వర్తించదు" అని ఘంటాపథముగ తమతీర్పునందు చాటి, దేశమునకును ప్రభుత్వమునకును అత్యంతోప కారమును, క్షేమమును చేకూర్చి యున్నారు. ఒకయెడ, రాష్ట్రమునందలి అత్యున్నత న్యాయస్థానమువారి ఈ సిద్ధాంతము పోలీసు ఈ వర్గమునకు వరుస. ఆన బౌహాబుల్కమునకును మార్గదర్శకము కాగలదు. ప్రజాక్షేమంకరు లునగు కన్నులు గ్రెంచుగాని తమ క్రింది యుద్యోగస్థుల కంటకును న్యాయమూర్తుల తీర్మానములోని ఈ ముఖ్యాంశమును దెల్పి ప్రజాక్షేమమును గూర్చి చిరకీర్తి వహింతురు గాక!

న్యాయమూర్తి కేశవరావుగారు

విఖ్యాత నాయకులగు వీరు రేపు గురు వారము నాడు తమ న్యాయమూర్తి పదవిని వదలి పించను పుచ్చుకొనుచున్నారు. వీరు గడచిన అయిదు సంవత్సరములనుండి ఈగొప్ప యుద్యోగమును నిర్వహించి, ప్రభుత్వము నొక్కయు ప్రజలయొక్కయు మెప్పుగడించి రి.

వరంగల్ జిల్లాలోని "కోటకల్" అను గ్రామ మున నీరొక పేద కుటుంబమున జన్మించిరి. ఉపనయనానంతరము (౮) వత్సరముల ఈడున గుల్బర్గాలోని తమ అక్కగారివద్ద చదువ నక్కె వచ్చిరి. అప్పటి తాలూకా కచేరిలోని నొక మహమ్మదీయ మున్షీవద్ద ఉర్దూపాఠ మును జెప్పించుకొనుచు, పదునాల్గవ వత్సర మున అకచేరిలోనే ఉమీదువారీ ఆరంభించిరి. పదునెనిమిదవ ఏటను (౧౫) రూపాయల జీతముగల పనిలో ప్రవేశించి, (౨౨) వ సంవత్సరమున వకీలు పరీక్షలో గడతేరిరి. గుల్బర్గాలో నాలుగు సంవత్సరములు న్యాయ వాద వృత్తిలోగడపి తదుపరి హైదరాబాదు వచ్చి, ఆకాలమున విఖ్యాత న్యాయవాదు లుగా నుండిన పండిత రామాచార్యులు గారి వద్ద పనిచేయ మొదలుపెట్టిరి. ఆచార్యుల గారి మరణానంతరము వీరు స్వయముగ పని చేయుచు ఐదేండ్ల క్రిందటివరకు మహాకీర్తి గడించిన న్యాయవాదులుగా మన రాష్ట్రము నందు పేరుగాంచిరి. ఇప్పుడు వీరి వయస్సు ౬౫ సంవత్సరములు. వీరి శాంతగుణము సద్వర్తనము ప్రశంసార్హములు. న్యాయ మూర్తిగా నుండిన కాలమున సైతము వీరు ప్రత్యేకమగు నాజ్ఞను మనప్రభువుగారి నుండి పొంది ప్రజావిషయిక కార్యములందు కడు నుత్సాహముతో పాల్గొను చుండిరి.

శ్రీ కేశవరావుగారి యుద్యోగ విసర్జనము వలన న్యాయశాఖకు నష్టము కలిగినదే కాని ప్రజాహిత శాఖకు మాత్రము మరింత బలము చేకూరగలదు. దేశమున కీతరుణ మున అనుభవజ్ఞులగు నాయకుల సేవ ఎంత యో కావలసియున్నది. రాజ్యాంగ సంస్కరణములు అత్యవసరమై యున్నవి. పురపాలక సంఘశాసనము అంగీకృతము కావలసియున్న ది. హిందూ సంఘమును సంస్కరించుటలో సాయపడునట్టి "పునర్వివాహశాసనము" మన శాసన నిర్మాణసభలో ప్రవేశ పెట్టబడ వలసియున్నది. ఇట్టి తరుణమున గుణవృద్ధు లును వయోవృద్ధులును, పలుకుబడికల వా రునునగు వీరు, (మరల వకీలువృత్తి జోలికి బోక) సంపూర్ణముగా ప్రజాసేవకు తమ్ముదా మర్పించు కొన్నచో, మిగుల వెనుకబడి యున్న నిజాంరాష్ట్రమునకు కల్యాణము చేకూర గలదని మాయభిప్రాయము.

ప్రధానోపాధ్యాయుని నిరంకుశత్వము

ముషీరాబాదునందున్న ఖాస్గీ తెనుగు పాఠశాల ఉపాధ్యాయునికచట ప్రభుత్వ పా ఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ పాఠశాల మూయవలయునని యొక శ్రీముఖము పంపెనట. ఏశాసనమువలన ఈ అధికారము వీరికి గల దో తెలియకున్నది. మొదటినుండి ప్రభు త్వ పాఠశాలల యుపాధ్యాయులే తామ చక్కగ విద్యగఱుపక ఖాస్గీపాఠశాలలో విద్యార్థుల సంఖ్యయు, విద్యాభివృద్ధియు, గాంచి అసూయాగ్రస్తులై ఖాస్గీపాఠశాలలను మూయుటకొఱకు పూనుకొని కృతార్థులయి రి. ఇప్పుడుయేమిచేయునదియు లేక విద్యగఱ పబడకున్నను ప్రభుత్వ పాఠశాలలయందు విద్యార్థులుపడి మూలుగుచున్నారు. ఖాస్గీ పాఠశాలలు మూసివేయుటనుగూర్చి

భా విద్యాశాఖా పరిషత్ మొహతమీమ్ గారికి ఆజ్ఞాపించుటకు అధికారము గలదు. అట్టియెడ ప్రధానోపాధ్యాయులే ఈ ఎనికి పూనుకొనుట చిత్రముగనున్నది. ఈవిషయమున శ్రీకొత్వాలుసాహెబ్ గారు పోలీసువారేలాటి జోక్యము పుచ్చుకొనగూడదని ఉత్తరువు చేసిరి. ఇందువలన ఉపాధ్యాయులగు నాగభూషణరావుగారి శ్రమతగ్గినది. ఖాస్గీపాఠశాలల గష్తీరద్దుచేయించుటగూర్చి విద్యాశాఖకార్యదర్శిగారివద్దకు రాయబారమేగియుండెను. వారు ప్రజాభిప్రాయమునుగూర్చి సానుభూతితో ఆలోచించెదమని నుడివిరని వినియుంటిమి. ఇది జరిగి సుమారొక సంవత్సరము కావచ్చినను ఆ గష్తీరద్దుచేయబడలేదు. కనుక ఇకనైన కార్యదర్శిగారు ప్రజల కోరిక నెరవేర్చి వారికృతజ్ఞతకు పాత్రులయ్యెదరని నమ్మెదము.

స్థానిక వృత్తాంతములు

బాలభారతీ నాటక సమాజము

గతశుక్రవారము రాత్రి నాగన్న దేవుడి నాటకశాలలో మైలవరము బాలభారతీసమాజమువారు సావిత్రీనాటకము ప్రదర్శించిరి. నాటకశాల జనసమూహముచే క్రిక్కిరిసియుండెను. సికింద్రాబాదు హైదరాబాదులలోని ఆంధ్రప్రముఖులు, శ్రీయుతులు పింగిలి వెంకటరామారెడ్డి దేశముఖు, ప్రతాపరెడ్డి దేశముఖు, బలవంతరెడ్డి హైకోర్టువకీలు, వేలూరు రంగధామ నాయుడు, మిట్ట లక్ష్మీనరసయ్య హైకోర్టువకీలు, భోజరాజనాయుడు మునిసిపలు ఇంజినీరు మున్నగు మహాశయులు దయచేసియుండిరి. విఖ్యాతనటకులును, రాజహంస బిరుదాంకితులును అగు సంజీవరావుగారు "సావిత్రి" పాత్రమును, శ్రీరామనాథ శాస్త్రిగారు సత్యవంతునిపాత్రమును శ్రీయుత నాయుడుగారు యముని పాత్రమును కడుసమర్థతతో నిర్వహించిరి. నాటకాంతమున హైదరాబాదు సికింద్రాబాదు పౌరుల పక్షమున శ్రీయుత రామనాథశాస్త్రిగారికి [illegible] సత్కారమునందు [illegible] బిరుదమును శ్రీపింగిలి వెంకటరామారెడ్డిగారి పురస్కరముగ నొసంగబడెను. ఈ సందర్భమున శ్రీరెడ్డిగారు, నాటకకళయొక్క ప్రాముఖ్యతను గూర్చియు రాజపోషణావశ్యకతను గూర్చియు వివరించుచు, శ్రీ మైలవరము రాజాగారు ఉదారభావప్రేరితులై లక్షకొలది ద్రవ్యము ఈ నాటకసంఘమునకై స్వార్థరహితముగ వెచ్చించుటవలననే ఆంధ్రదేశమున బాలభారతీసమాజమువంటి అద్వితీయమగు నాటకసంఘము నెలకొల్పబడినదని చెప్పి నటులను నాటకపోషకులగు శ్రీ మైలవరము రాజాగారిని ప్రశంసించిరి. తదనంతరము, మాడపాటి హనుమంతరావుగారు, రెండువత్సరములకు పూర్వము హైదరాబాదు నగరమున ఆంధ్రనాటక రంగమునకెక్కువ ప్రకాశ్తియుండలేదనియు, బాలభారతివారు వచ్చిపోయిన తరువాత తెనాలి కంపెనీ మున్నగునవివచ్చి హైదరాబాదునందు ఆంధ్రనాటక కలకు కొంత ఆకర్షణ కలిగించినదనియు, ఈతూరి (౫) నాటకములమాత్రమే ప్రదర్శింపబడినవి కనుక ఈ నాటక సంఘమువారి కనుకూలముగానున్నచో వారుకొన్ని నాటకములు హైదరాబాదునందు ప్రదర్శించుటవలన ఈ నిజాంరాష్ట్రాంధ్రులందెక్కువ అభిమానము కలుగగలదనియు సూచించిరి. రాత్రి రెండుగంటలపిమ్మట నాటకము ముగింపునకువచ్చెను. ఆంధ్రదేశములోని విఖ్యాతనటకులుగల ఈ నాటకసంఘము ప్రశంసార్హము.

నిన్నరాత్రి లక్ష్మీథియేటరునందు "సారంగధర" నాటకమును ప్రదర్శించిరి. నాడు వచ్చిన వారిలో పేర్కొనదగినవారు పింగిలి వెంకటరామారెడ్డి దేశముఖు, రాజా రంగరావు జాగీర్దారుగార్లు. నటకులు ఆయాపాత్రముల సమర్థతతో నిర్వహించిరి. వీరు ఆంధ్రనాటక పితా మహ ధర్మవరము కృష్ణమాచార్యుల రచిత గ్రంథమునే అనుకరించినను విషాదాంతముగ ముగించక అంత్యమున సిద్ధులు సారంగధరునికి కాలుచేతు లొసంగినట్లును, ఆమహాముని రాజరాజనరేంద్రునిని ఆంధ్రమహాభారతము కృతినొందుటకుగాను సెలవిచ్చినట్లును ప్రదర్శింపబడినది. ఈసమాజమువారు ఇంకను ఒకటిరెండు నాటకములు చేయుదురని తెలియుచున్నది.

[illegible] కమిషన్ నివేదిక

ఘనత వహించిన నిజాం ప్రభువుగారి నివేదికను ఆలోచించుటకై ప్రభుత్వసభ కూడనున్నట్లు తెలియుచున్నది.

ఫర్మానా

మొహర్రంలో సభలందు (మజ్లిస్) బంగీవు అనుచారులు దుఃఖము వెలిబుచ్చుటకై ముండ్ల గొలుసులతోను, మరికొందరు చకచకలను సూదులతోను రొమ్ము పై బాదుకొనుచుందురు. ఇట్టి చర్యలు ఇస్లాం మతతత్వములకు హాస్యాస్పదముగ గన్పట్టును. మంచి చెడ్డ మౌల్వీలను జ్ఞానవంతులను విచారించిరి. వారిదిగూడని పనియని చెప్పిరి. కనుక ముందిట్టివి జరుగగూడదు. ఎవరైన ఆజ్ఞను వ్యతిరిక్తము జరిగినచో ప్రభుత్వమువారిచే అరెస్టుచేయబడి వారికి తగినట్టిచర్య తీసికొనబడి శిక్షకూడా విధించబడునని ప్రభువుగారు [illegible] ఫర్మానా జారీచేసిరి.

స్వాందేషు

హిందూ మహమ్మదీయ కలహ విచారణ కమిషన్‌లో మిస్టర్ హారిక్స్ (పురాతనత్వ రక్షణశాఖాధ్యక్షులు) గారి సాక్ష్యము కావలసియున్నది కనుక ప్రస్తుతము కమిషన్ కార్యక్రమ మాపివేయబడినది.

వేతనములు

మొహర్రం సెలవులు మొదటి జారెనుండి ప్రారంభమగుచు గనుక ప్రభుత్వమువారి ఉపకారవేతనముల ౩౦ జారాగు గురువారమునాడే యివ్వబడునని సదర్ మహాసిబినుండనుజ్ఞ వెలువడినదని ప్రభుత్వశాఖాధికారికొకరు తెల్పుచున్నారు.

మహాబూబు కాలేజి

సికింద్రాబాదునందున్న ఉన్నత పాఠశాలకు ఇరువందల గ్రాంటు మూడు సంవత్సరములకాలము హెచ్చింపబడినది.

నగరరక్షకశాఖ

మొహర్రంపండుగ ఉత్సవముల సందర్భమున తుంటరులు నీచవాక్యములు పల్కుచు వీధులగుండ తిరుగుచుందురు, స్త్రీలు కంటకగునటువంటి అవమానపరతురు. ఇట్టి చర్యలు చూచుటకు అసహ్యముగానుండును కనుక మొహరమునందిట్టుల వీధులగుండా తుంటరితనము చేయగూడదనియు నిందావాక్యములనాడరాదనియు యీశాఖవారు ప్రకటించియున్నారు. ఇందుకు వ్యతిరిక్తముగా నడుచువారలను పోలీసువారు అరెస్టుచేయుదురు.

ఒక సైకిలుపై నిద్దరు నెక్కుట

హాజారి బల్దాలో యిద్దరు నేరస్థులు నగర రక్షకభటులచే తీసికొని రాబడిరి. ఒక సైకిలుపైన నిద్దరెక్కుట వారినేరము. వీరిద్దరికి ఐదేసు రూప్యములు జుర్మానా వేయబడెను. కొంతకాలమునుండి రక్షకభటులు తగు శ్రద్ధ తీసుకొనినచో ముందిట్టి నేరములు జరుగనేరవు.

ఖైదీలు పారిపోవుట

౧౨వ అమర్దాదునాడు పన్నెండు గంటల సమయమున కొత్వాలీ కబ్జా వాజరు కచేరీనుండి యిద్దరు బందీలు పారిపోయిరి.

విద్యావేతనములు

ఈ సంవత్సరము నల్గురికి ఆసియా విద్యావేతనము లివ్వబడినవి. మహబూబ్ అలీ గారికి పశువైద్యశాస్త్రము నభ్యసించుటకును, బి. రంగారెడ్డిగారికి ఇంజినీరింగునకు నివ్వబడినది. మరిరెండు విచారణ క్రిందనున్నవి.

ఫర్మాను.

రసీదెన్సి బొల్లారం కొత్వాలు ముంతజింగారగు మహమ్మదు అబ్దుల్ రహిమాన్ ఖాన్ గారికి ఒక సంవత్సర ముద్యోగ కాలపరిమితి హెచ్చించుటకై ఫర్మాను వెలువడినది.

రెసిడెన్సి బజారుల కమిటీ

౨౮ జూన్ నాడు సమావేశమైనది దిగువ తీర్మానము లామోదింప బడినవి.

౧. నూతన బాలికా ప్రాథమిక పాఠశాల స్థాపింప వలయును. పాఠశాలకై ౧౫౦౦౦ రు భవనము కట్టవలయును. ఆ పాఠశాలకు నల్గురు ఉపాధ్యాయురాండ్ర నియమింపవలయును.

౨. శిశువుల ఆరోగ్య రిపోర్టు రెసిడెన్సి సర్జన్ గారిని జూచి తమభిప్రాయము వెలిబుచ్చుటకై కోరబడిరి. వారభిప్రాయము జూచి ప్రతి పాఠశాలలో ఆరోగ్యమును గూర్చి బోధనచేయుటకై తీర్మానింపబడును.

౩. ఆరావముదయ్యంగారు గారు రాబోవు సంవత్సరమునకు ఉపాధ్యక్షులుగా నెన్నుకొన బడిరి.

౪. మోటరుటాక్సు రు ౩౬౦ నుండి రు ౬౦కును సైకిలు టాక్సు రు ౨ నుండి రు ౨౪౦ పెరుగును, నిజాం ప్రభుత్వమువారు కూడా నిట్లే తీసుకొనుచున్నారు. గాన హెచ్చుచేయ బడినది.

పరిశ్రమలపాఠశాల భవనము

నిజాం ప్రభువుగారు దీనిభవనమునకు ఒకటిన్నర లక్ష రూపాయ లంగీకరించిరని నేషనల్ హెరల్డు పత్రిక వ్రాయుచున్నది.

వైద్యశాఖా సంస్కరణములు

ప్రభుత్వమువారు వైద్య శాఖాధ్యక్షులు దిగువ సూచనలు గావించిరి.

౧. ఉస్మానియా జనరలు ఆసుపత్రిదవాఖానను ప్రస్తుతకాలమునకు తగినట్లు మార్పులు గావించుట.

౨. దాయీలు (nurse) శిక్షణాలయమును నేర్పరుచుట.

౩ అంటు వ్యాధులకొరకు అనంతగిరియందు శానిటోరియం స్థాపించుట.

౪. కొన్ని వ్యాధుల చికిత్సకొరకు ప్రత్యేకవార్డులు నేర్పరచుట.

౫. ప్రతిసంవత్సరము అధిక సంఖ్య మరణములకు కారణముగుచున్న ప్లేగు, మలేరియా, వ్యాధులనివారించు పాయములకు ఒక పథకము తయారుచేయుట

ఉపన్యాస సభ

రాబోవు శుక్రవారమునాడు రెడ్డిబోర్డింగు భవనమున ౬॥ గంటలకు సహకారసంఘ శాఖాధ్యక్షులగు మౌల్వీ అబ్దుల్ వాసిత్ ఖాన్ సాహెబ్ అధ్యక్షతక్రింద శాంతినికేతనము వ్యవసాయ శాఖాధ్యక్షులగు శ్రీయుత కాళీమోహన ఘోషుగారు "ఆరోగ్యము వ్యవసాయాభివృద్ధి" గూర్చి యుపన్యసించెదరు. అందరు విచ్చేయ ప్రార్థితులు.

ఇట్లు
సెక్రటరి రెడ్డిబోర్డింగ్

రెడ్డిబోర్డింగునకు విరాళములు

౧. మ. రా. పులిమామిడి నరసింహా రెడ్డిగారు రు ౫౦-౦-౦ పేష్కారు సూర్యాపేట
౨. మ. రా. పుట్ట రాంచంద్రారెడ్డి రు ౫౦-౦-౦ దేశముఖు తొండ్లాయి నల్లగొండ
౩. మ. రా. పబ్బూరు అంతయ్యపటేలు పాహపెల్లి నల్గొండ

వాగ్దత్తము

మ. రా. జొంపుగుల వెంకట కృష్ణారెడ్డి గారు మహాసిబ్ నిజాంసాగర్ ౨౫-౦-౦

క్రొత్త వారపత్రిక

"ఖుర్షీదెదకన్" అను పేర ఉర్దూలో నొక వార పత్రిక హైదరాబాదునుండి ప్రకటించుటకై, విద్యాలంకార వినాయక రావు ఎల్ ఎల్ బి. బారిస్టర్ గారికి ప్రభుత్వమువారు సెలవిచ్చినారు. ఇది గోలకొండ పత్రిక సైజున ౧౬ పుటలు కలదై యుండుననియు, మనరాష్ట్రములోని వివిధ ప్రాంతముల ప్రజాభిప్రాయమును ప్రకటితము చేయుటకిది యుపయోగించునట్లు చేయుట సంపాదకుల యుద్దేశమనియు తెలియుచున్నది.

అభివృద్ధి శాఖా కార్యదర్శిగారగు నవ్వాబు అహమదు నవాజు జంగు బహద్దరుగారు మొహరము సెలవులలో మద్రాసు పోనున్నారని తెలియుచున్నది.

టంకసాల ధనాపహారణాభి యోగము

ఉన్నత న్యాయస్థానమందు, మౌల్వీ అబుసయాను మిర్జా సాహెబ్ (నగర ముఖ్య న్యాయాధిపతి) ఏలబడి ఫ్రాన్సిసెపు కాగితముల నిండపై అభియోగము నందు తీర్పు వ్రాసిరి. మొదటి నంబరు నేరస్థుడగు మహమ్మదు షరీఫునకు ఆరు నెలల సామాన్య శిక్షయును, రెండువేయల జుర్మానయును విధించ బడినవి. జుర్మాన చెల్లించని యెడల ఆరుమాసముల సామాన్య శిక్ష విధించ బడినది.

రెండవ నంబరుగల నేరస్థుడగు అబ్దుల్ రహీం, మూడవ నేరస్థుడగు గులాంగౌసు నాల్గవ నంబరు నేరస్థుడగు గణేశసింగు గార్లకు రెండురెండు సంవత్సరముల కఠినశిక్షయు రెండురెండు వేల జుర్మాన విధించనైనది.

శిశుశవము కనబడుట

౨౨ ఆదివారమునాడు ముచుకుంద నదిలో ముస్లంజంగు వంతెన సమీపమున జలప్రవాహమున కొట్టుకపోవుచున్న నొక బాలకుడు దొరికెను.

రాకపోకలు

వానంబాడీనుండి న్యాయశాఖ మంత్రియగు నవాబ్ అమీను జంగు బహద్దరుగారు తిరిగి వచ్చియున్నారు.

నవాబుసర్ యద్దాలుగారు ౨౮ వ జూన్ నాడు పారిజాలు వెడలియున్నారు. ౧౬ వ జూలైకి తిరిగి రాగలరు.

శ్రీమాన్ గౌరవనీయులగు రసిడెంటుగారు ప్రయాణ[illegible] గారు పొందెడి మెయిలులో సిమ్లాకు పోయిరి

హైదరాబాదు సహకారసంఘ సమావేశము

ఆమోదింపబడిన తీర్మానములు

(౧) ఈ రాష్ట్రమునందున్న, ప్రత్యేకముగ హైదరాబాదు నగరమునందును ఇండ్లు లేనివారికై, ఇతర దేశము లందువలె సహకార పద్ధతిపైన స్వంత ఆస్తిగ నుండునట్లు గృహ నిర్మాణమునకై ఏర్పాటు చేయవలయును. ప్రతిసంవత్సరము నూటికి రు ౬ వడ్డిపైన పదిహేను సంవత్సరముల వాయిదాలపైన నిచ్చిన ఈ కార్యము నెరవేరును. ఈ సంఘమువారు తాము వలయు ధనములో నొకభాగము తాము సమకూర్చవలయునను పద్ధతి యుంచవలయును. కనుక ఈ శాఖాధ్యక్షుల ఆలోచించి ఉపసంఘమువారు సంపూర్ణ విధానము ప్రభుత్వమువారికి పంపుకొనవలయును.

(౨) ప్రభుత్వ కార్యాలయములందున్న సంఘముల సభ్యులు తమ యకురారు ప్రకారము కిస్తులు చెల్లించనున్న నెల వేతనములిచ్చు అధికారి యా వేతనమునుండి రాబట్టుకొని సంఘమువారి కంపవలయును.

(౩) ప్రభుత్వ కార్యాలయ సంఘసభ్యులకు వారిజీతముకన్న అయిదు రెట్లు మొత్తము అప్పుగ నివ్వవలయును. అయినను అట్టివారు తమ జీతముయొక్క ౨౫ లను లేక తక్కువవలకును, ఒక వాటా కొనవలయును.

(౪) హైదరాబాదు కేంద్ర బ్యాంకునందున్న సంఘములకొరకు చేర్చబడిన వస్తువులు కీమనుపొంది కాపాడవలయును.

(౫) ప్రభుత్వకార్యాలయ సంఘ సభ్యులు తన స్వంతముఅప్పుకన్న రెండు రెట్లు హెచ్చు మొత్తమునకుగాను మరియొక సభ్యుని అప్పుకొరకుగాను జామీనునివ్వకూడదు.

(౬) హైదరాబాదు కేంద్రబ్యాంకును ఇతర బ్యాంకులలో చేర్చుకొనుటకై హైదరాబాదు, ఆత్రాఫ్ బల్దా సంఘములయొక్క ప్రధాన బ్యాంకుగ స్థాపించవలయును. దీనియందు సంఘములే ప్రాతినిధ్యము కలిగియుండును. ఇట్టి సంఘములు తమ సాంవత్సరిక మూలధనము సగము మొత్తములో కేంద్రబ్యాంకు వాటాలు కొనవలయును.

(౭) జిల్లాలనుండి ఋణములు గైకొని కార్యము నెరవేర్చుచున్న సంఘములను హైదరాబాదు ప్రధాన సహకారసంఘము చేర్చుకొనుటకు ఒత్తిడికలిగించవలయును.

(౮) సహకార సంఘముయొక్క అయిదుగురు సభ్యులున్న వీధిలో వారు ఆ వీధి ప్రజలకు సహకారోద్యమముగూర్చి చెప్పవలయును. వీరు సహకారమిత్రుల సంఘము స్థాపింపవలయును.

(౯) నగరమునందు సహకార ధాన్యాగారము అభివృద్ధిచెందుటకుగాను ప్రభుత్వమువారి సహాయము నపేక్షింపవలయును.

(౧౦) ప్రభుత్వ కార్యాలయములందలి సంఘములు వస్త్రములు మొదలగు వస్తువుల వ్యాపారము చేయుచున్న వాని అభివృద్ధికొరకు నగరమునందు ఆ వస్తువులు లాటుగాగొను నేర్పాటు చేయవలయును. అన్ని వస్తువులు ఇండియన్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీద్వారా కొను నేర్పాటు చేయుట బాగు.

(౧౧) [illegible] అహమద్ ఖాన్ [illegible] విధి ముద్దేశములు ప్రచారము చేయుటకును [illegible] కమలాభివృద్ధి కొరకు [illegible] నివ్వవలయును.

(౧౨) [illegible] సంఘములనుండి అప్పు [illegible].

గ్రామ సమాచారములు

ఆంధ్ర సారస్వత గ్రంథమాల సిల్లలమర్రి

మ. రా. శ్రీ. రంగినేని చినరంగారావు మ. రా. శ్రీ. రంగినేని హనుమంతరావు దేశముఖు, మక్తేదారుగార్లు జూపెల్లి తా॥ కల్వకుర్తి జిలే మహబూబు నగరు మా గ్రంథమాలకు ప్రతి యొకరు పం ౧ డెండు రూప్యముల నొసంగి రాజ పోషకులలో జేరినందుకు యెంతయు కృతజ్ఞులము.

మ. రా. మునగాల కొండలరావు నక్కలపేట సీతారామరావు మ. రా. మునగాల కొండలరావు నక్కలటి కేవరకొండగారు పోషకులలో చేరి గిరాకీముల సమకూర్చుటయందు చాల తోడ్పడిరి. వారికి మే మెంతయు కృతజ్ఞులము.

ఇట్లు
కార్యదర్శి.

సనాతనధర్మ స్త్రీ సమాజము
పెనుగంచిప్రోలు

ఈ గ్రామమునకు శ్రీమతి చాట్రాతి లక్ష్మీ నరసాంబగారు ది ౨౨-౫-౩౭ తేది విచ్చేసి సాయంత్రము ౫ గంటలకు స్త్రీల సభ చేయించి స్త్రీవిద్య గురించియు, గృహిణీ ధర్మములు మొదలగు వానిగురించియు, విపులముగ బోధించిరి. మరియు నీ గ్రామములోని ఆలయములోన నొక స్త్రీ సమాజమును నెలకొల్పి ప్రతి శుక్రవారము సద్గ్రంథ కాలక్షేపము చేయ నిశ్చయించిరి. శ్రీమతి చాట్రాతి లక్ష్మీ నరసాంబ గారివలె దేశసేవా ధురంధరులును, స్త్రీవిద్యాభిమానులు, లోకోపకార ధురంధరులగు మహాత్ములీ గ్రామము విచ్చేసి మాకు తెలియని విషయముల బోధించుటకు ప్రార్థితులు.

పరాంకుశ రంగ నాయకమ్మ.
అధ్యక్షురాలు.
వేదాల సీతారత్నమ్మ
కార్యదర్శిని

బాల్కొండ
(స్వకీయ విలేఖరి)

సప్తాహము, మేజువాణి

ఈ గ్రామమున ప్రతి వత్సరము ఆషాఢ మాసమునందు సప్తాహము జరుగును. సప్తాహ సందర్భమున వారకాంతలనుంచుట వృద్ధాచారమై యున్నది ఇప్పుడు సప్తాహము సమీపించుచున్నది. కార్య నిర్వాహకులు పై విషయమును గమనించి నీతివిరుద్ధములగు నిట్టి కార్యములను త్యజింతురుగాక!

ప్రయాణ సౌకర్యములు

డిచ్పల్లి స్టేషనునుండి నిర్మలవరకు కంపనివారివి మూడు మోటారులు నడుచుచున్నవి. విశేషము ఎల్లరకు కుదిరాకాలము గాని ప్రయాణికుల కనుకూలము లేదు. స్టేషన్ డిచ్పల్లినుండి బయలుదేరు నవి ఒక సమయమున నిర్మల పోటీచేయుచు ముందు టిక్కెట్లి వ్వబడును మధ్య అర్గూరు బాల్కొండ మొదలగు గ్రామ వాసులకు స్థలములే చాలవు. అట్టి వేళలకు అక్కడనుండి రెండు మూడు గుడియలకు మోటారునకు పోదుమన్నను హాతార్కించు వారలకు మరియు సర్కారి ఉద్యోగులకు స్థలముదొరుకును బీదవాండ్లు కూనను దాల్చవలసినదే. మూడు మోటారులు ప్రతిదినము సరిగ రావు. ఒకదినము రెండు వచ్చును. ఒక దినము మూడు వచ్చును. ఇట్లు ప్రయాణికులు కుడకు విసుగు జెంది బండ్లపై ప్రయాణము జేయుచున్నారు. కంపని వారీ విషయమున తగు శ్రద్ధ వహింతురుగాక!

కాలస్థితి

మృగశిరనుండి వర్షము ప్రతిదినము కొద్దిగనో గొప్పగనో కురియుచున్నది.

ఉప్పల
(ప్రత్యేక విలేఖరి)

కాలస్థితి

మూడు దినములనుండి సూర్యరశ్మి లేకుండ ఆకాశమున మేఘములు క్రమ్మి వర్షము కురిసినది. ఈ వర్షము పునాసకు మిక్కిలి మంచిదని ప్రజ అభిప్రాయ పడుచున్నారు. వరిపైరు వేయుటకై ఇంకను వర్షములు కావలెనని బహు జనాభిప్రాయము.

ఉపాధ్యాయుల సభ

అమ్రుర్దాదు నెల ౨౭ న తేది ఆదివారమునాడు పై సభ హుజూరాబాద తాలూకా విద్యాశాఖ నాజరు సా॥ గారి అధ్యక్షత క్రింద జరుగును. ఇప్పుడైనను ఈ సభ నిర్విఘ్నముగా జరుగుగాక!

జూకల్లు సప్తాహము

ఈ గ్రామము పర్కాల తాలూకాలో చేరినది. ఇచ్చట వడికొండ కాపురస్థులగు బ్ర. శ్రీ. అనుముల లక్ష్మయ్య శాస్త్రిగారు అమర్దాదు ౧౭ న తేదినుండి సప్తాహ మహోత్సవమును జరుపు చున్నారు. ఈ సత్కార్యము నిర్విఘ్నముగా నెరవేరు గాక!

మహబూబు నగరము
(స్వకీయ విలేఖరి)

వానిమానము

మృగశిర ప్రవేశమయి మూడు వానలన్నింటిలో పనియోగము అయినవి కురిసె. అనురాబాదు ప్రాంతమున కొన్ని చోటుల చెఱువులు తెగిపోయె. వనపర్తి ప్రాంతముల తటాకములు చాల వఱకు నిండినవి. ఇతరత్ర భూములు సాగుబడి యయినవి, కాని యీయుద్ర మాత్రము నిరస పరిస్థితుల గల్పించు నటులనే యున్నది.

రాకపోకలు

పరిశ్రమా శాఖా కార్యదర్శులగు మిస్టర్ కాలిన్సుగారు క్రిందటి వారమునటికి దయచేసిరి మాయూరి బలిగారు పిచ్చుకదలే మన్న వ్యవసాయ శాఖ దర్శించిరి. అమెరికా వ్యవసాయ శాస్త్రజ్ఞులకు మాఘోరము నూతన రింటరి డెంటుగారి కీను తెల్పుట కోగాని వ్యవసాయ శాఖా డైరెక్టరుగారు హైదరాబాదునుండి యీయూరికి తమ మోటారుపై వచ్చి వారితో కొంతసేపు మాటలాడి మరల మిస్టర్ కాలిన్సుగారు దిగు సమయమునకు దారిబట్టినటుల మే మెఱుగుదుము.

అజాగళస్తనము

ఏది యేటులున్నను మాయూరి వ్యవసాయ శాఖోపయోగి మెడ్డిగారూ సర్కారు వారింత వ్యయాసాధ్యమగు దాని నెందులకై ఛరించు చున్నారో యెఱుంగ జాలకున్నాము. మేక మెడ చన్నులా జంతువుకుగాని దాని సార్థకమునకు తెచ్చికొనిన మానవునికి గాని యుపయోగములు గావు దా! సర్కారు వారికె లాభము నకో కీని వమువెలకు జేయు రూప్యములు వెచ్చించి సంవత్సరమున కైనువేల పంపాదించుట యయిన గొప్ప ముచుండు బెట్టి లెక్క నమసరించిన లాభమో తెలియరాదు. ప్రజల లాభము కొఱకై కని కరించి యుంచినచో క్రమముగ దర్శించిన మిస్టర్ కాలిన్సుగారు త్వరలో నద్దాని కార్య రూపమున ప్రకటింప జేతురుగాక!

అయిదవ తెఱ మేలేను

మాయూరి వ్యవసాయశాఖకు నెలకు రు ౩౫౦ ల గొను సుపరింటెండెంటు గలరు, రు ౨౦౦ల గొను ఇన్స్పెక్టర్ గలరు, నిటిని పంపుజేయు యంత్రము గల రు ౫౦ల గొను డ్రైవరు గలరు. చిల్లర జీతగాండ్రు నితర యుస్తాబ్లిష్మెంటు రు ౧౫౦ల వఱకును గలరు. ౫౦౦ యెకరముల భూమి గలరు. కొన్ని కొన్నే గ్రామమునుండి ప్రజల రాకపోకల సౌకర్యమునకై ఘాటములోనికి రోడ్డు నిర్మించుటకై రు ౫౦౦౦లు మంజూరయినవి. ప్రజలు వచ్చుచు పోవుచుండుట కదేమయిన విహారసౌఖ్య మయినదసంధనమా, లేక మాన గాయలు కొరకు ఘాటమా, లేక యీదరిని ప్రాయమయిన వ్యవసాయో పములు కృషులు జూపుటకు స్థలమనియా? ఏదియునుకాదు. అన్ని యుంగలవు గాని యుయినను తనమే తక్కువ. అచటికి బోయి చూచిన నేమి గనుమాపు మేరలో దూడలు మేయుట కొక దప్పుడు [లేతగడ్డి] యునలేదు. ఈన నా కావరా ఏదని యితరులు [ఏవానిని శీఘ్రముగా పరుకరించు గుణము గలవారు కోరుగారి] పర్యవహించిన నాయాదర్శము వారి పప్పకి సుద్ధనించు [అలౌ + హారించు] ను.

జరుగ కూడనిదే

. కాని యిటులలో జరిగినది; పొరపాటు మాత్రముకాదు. అయినయుండిన వారు తమ పశ్చాత్తాపము వెల్లడించియే యుండెడివారు. ఏటిన స్వాగత పోలిసుకాంటు [మహాసజ్] పదవిని వహించియున్నను రాత్రికంటికి వచ్చి చిల్లి సబులతుగు [మానసాబాయి] దిక్కులేని విధవా స్త్రీని యుల్పమగు [ఫ్రస్సెటి] కారణమున సాదరకు ప్రయోగము చేసి ప్రహరించుట చాల నింద్యమనియు హేయమనియు, రక్షక శాఖయందలి యుద్యోగి యయిన తన తనమానకమనియు గ్రహించి యుండవలసి యుండెను. పాపమామె మూడుదినముల

వెలుపల లేకలేకపోయెను. తనను జైన వలయము చేయుచుండిన నిటుల ప్రవర్తించుటయా యని సందేహము మాత్రము గలుగుచున్నది.

జాబు లేదు

మాయూరి పోలీసు మహాసభు గారికిమనకార్యమును జేసిన నాలుగైదు దినములకే మిస్టర్. ఆర్ బ్రహ్మాంగరా రెడ్డిగారికి దిమా చేతురని విని యుంటిమి కాని మాకింకను యాయవృష్టము పట్టలేదు.

సర్వీసు దొంగతనము

ఇది వరలో దేవరకదిరమున్నల మోటారు సర్వీసు కారులో రు ౧౦౦౦ లు విలువగల వస్తువులు దొంగలింప బడియుండెనని తెలుపబడి యుండెను గదా. దొంగ పట్టుబడినాడు. వస్తువులన్నియు లభించినవి. నేరస్థుడు రిమాండులో నున్నాడు. పోలీసు వస్తువులు స్వంతదారుల కిచ్చివేసిరి. కోయిల కొండలో శ్రీయుత బళావు భీమసేన రావుగారింటి పెండ్లికి ముఖ్యులు వేశ్యలాహాటుకులై మోటారులో దయచేసిరట. వీరాడు దేవరకదిర స్టేషనులో జన సమ్మర్దము మెక్కుడుగ నుండుటచే సిపతిత సోవకి మణులు టికెట్లు టులక్కై తమ వెంటవచ్చిన వారినెల్లరను బనిచి తామును వారి పర్యాక్రమ సందర్భమునకై వెంటజనిరి. టిక్కెటులు దొరకుటయే పరమావధిగా నిలిచియుండిన వారందఱు వమకుపచరించు వారున్నారు కదాయని యెలెక్కించి వారి వెంటవచ్చినవారు మనకండె నుండిక్కిరి క్షేమియని వారి మొగములు జూచుచు పిలిచెక్కిరి. రైలు గదలుటతోడనే మోటారు డ్రైవరు సహాయకుడగు పిల్లవాడొ సామానుల సంగ్రహించి యోగ్యము స్థలమున ఎకీకరించి వెంటెబంగారు స్వాయత్తము గావించికొని, చీరెలు మొదలగు వస్తువులు కృష్ణా స్టేషనులో నొకరియొద్దనో నునిచి మఱునాడు దేవర కదిర పోలీసు స్టేషను హౌసులో దొరకిన సామ్మని యప్పగించెనట. ఇచట గూడబోయిన వేశ్యలు కోమారులోనగి సామాను కొఱకెంతవెదకి కొనిన దొరకక వెంటనే యవలశేపాడి శోకము నభినయించిరి. మాచిన వారెల్లను స్త్రీలయందుండెడు సమాజ గౌరవము (Chivalry) ననుసరించి పూర్వ పంచితులవలెనె రాదికొని పూనికొని సానుభూతి ప్రకటనము జేసిరి. రైలు మాత్రము వీరి స్థితికి లెక్కసేయక పోవుచునే యుండెను బోయెను. తరువాత వీరు కొందరు దేవర కదిరకు బోవుటయు, దేవర కదిర పోలీసు బారు దొంగను పోమ్మని పట్టి కంపుటయు జరిగినది. ఇట్టివారు మాయూరి మాకీయుట మడిమాన్యమునో యుటా? యనుకృతి నన్న పానములులేక నాటిగైగు దినములు మాత్రము బహుచక్కగా నభినయించిరి. "ఎవరు మమూనేమవారకు బోవ దన్నియలగుడ్డ రొత్తు కొనిపోయిరి" నన్నటుల మా సోదరీమణులకు బ్రోచు స్ఫూర్తి మరువవది. ఈ మోటారు సర్వీసులోని బాలుని కట్టి పనులనుచు నెంతో సర్వీసుగలవో? ఏది యేమైనను మా సోదరీమణులకై నిండెపట్టునదండను నేర్చికొందురుగాక!

హాటక్ చెరువు

[స్వకీయ విలేఖరి]

గత శుక్రవారమునుండి [౧౭—౬—౨౭] యీ గ్రామమున శ్రీ రామచంద్రస్వామి యాలయములో పురాణం పంఢరయ్యగారి యాజమాన్యమున శ్రీమద్భాగవత పారాయణ సప్తాహ మహోత్సవము జరుపబడుచున్నది. ప్రతిరోజు యుదయాస్తమానమున శ్రీమద్భగవన్నామ సంకీర్తనము, బ్రాహ్మణులకు, బీదలకు విరివిగా భోజనములు పెట్టబడుచున్నవి. ఈ కాలములో యిట్టి సేవను వీద బీదలకు భోజన సౌకర్యములు కల్పించి తమ ఔదార్యము కనుబరచుచున్న గ్రామ వాసులు ముఖ్యముగా పంఢరయ్య గారంతో ప్రశంసార్హులు.

ఈ గ్రామమునందు సుమారు ౩౦౦ మహమ్మదీయుల గృహములు కలవు. కొంత కాలమునుండి హిందువులు లేపని తలపెట్టినను వారికి సంకటముగా కనుపించుచున్నవి. ఆటంకములు కల్పించుటకు ప్రబల ప్రయత్నములు సలుపుచున్నారు. గడచిన నాలుగు మాసముల క్రింద హరికథ, ఒక భాగవతముల యాట జరుపుకొనుటకు ప్రయత్నించు మహమ్మదీయులకు రంజాన్ ఉపవాసములలో యాటంకము కలుగునని సర్కారు ద్వారా యాపివేసిరి. తిరిగి యీ సప్తాహము తలపెట్టుకొనగా విఘ్నపరచుటకు తిరిగి కృషి సలిపిరి. మత శాఖవారు మాత్రము దేవాలయములో జరుపుకొనుటకనుజ్ఞయిచ్చిరి. తుది రోజున యవభృత స్నానమునకు శ్రీ రామ చంద్రస్వామివారి సేవతో ఊరేగింపు గ్రామపు వెలుపలనున్న బావిలో స్నానము చేయుటకు సిద్ధపరచిరి. తోవలో కొన్ని మహమ్మదీయుల గృహములు, రెండుమూడు శిథిలావస్థయందున్న మసీదులునుకలవు. హిందువులు భజనతో, వాయిద్యములతో అత్రోవనుండి వెళ్లిన యవి యపవిత్రముల అగునని మహమ్మదీయులు మత శాఖవారికి తెలుప వారు విషయములు వివరములుగా దెలుప వలసినదని అవ్వలు తాలూక్దారుగారికి వ్రాసిరి. అవ్వలు తాలూక్దారుగారు యూరేగింపు జరుపుకొన గూడదని హిందువులకు తెలియజేసిరి. అందుపై హిందువులు కొన్ని యూరితులవారిని బ్రతిమాలుకొనుటయేగాక మసీదుల ముందర భజనలుగాని వాద్యములుగాని సలుపమని నొక్కి చెప్పినను వినక హిందూ మహమ్మదీయ సంఘర్షణము జరుగునని చెప్పి తమ యాజ్ఞను ప్రవర్తింప జేసిరి. పరిస్థితులు జూడ మహమ్మదీయులుండు వీధులలో హిందువులు వెళ్లిన యవి యపవిత్రములగునని మత శాఖవారు త్వరలో సర్కారు ద్వారా తెలుపవచ్చును. మహమ్మదీయులకు తమ మత సంబంధమగు పనులలో నెంత స్వాతంత్ర్యము గలదో హిందువులకంత లేదా? మత శాఖవారి యనుజ్ఞ లేకయే వారు పీర్ల యుత్సవములు, మజిలీసులు, వాలాలు జరుపగొనవచ్చును. కాని హిందువులకో ఉత్సవముల మాట యటుండి, శుభకార్యములందు వాయిద్యములు వాయించుకొనుటకైనను, హరి నామస్మరణ జేయుకొనుటకైనను యనుజ్ఞ కావలయునట. మహాశ్చర్యము గాన్ని పోలీసువారు మిక్కిలి యాక్షేపణ జరుపుకొనుట విఘ్నము లేకున్నదని తెలుపుచుండెడి అవ్వలు తాలూక్దారు గారే లయనుజ్ఞనిచ్చుకొనుటకు యున్నది. హైద్రాబాదు నందలి హిందూ మహాసభ యీవిషయమై ప్రజా నాయకులైనను యిట్టి విషయములను త్వరలో పరిష్కరించిన సంఘమునకేగాక దేశమునకెంతయో మేలు జేసినవారగుదురు.

ఉత్తమ గ్రంధములు.

ఇదివరకు పండితులకు మాత్రమే దొరకు చుండెడివి.

ప్రాచీన కవుల కృతులు.

సూతసంహిత—పట్టమెట్ట సోమనాధకవి వెల ౨-౦-౦
(౫౫౦ పుటల పొత్తు గ్రంథము)
బ్రహ్మోత్తర ఖండము ,, ౧-౯-౦
షట్చక్రవర్తి చరిత్రము ప్రౌఢకవి మల్లారెడ్డి కవి వెల ౧-౦-౦
పద్మ పురాణము ,, ,, ౧-౯-౦

వెలలన్నియు కల్దారులే.

వలయువారు క్రింది విలాసమునకువ్రాసి తెప్పించుకొనవచ్చును.　　మేనేజర్

గోలకొండ పత్రికా కార్యాలయము

త్రూపుబజారు హైద్రాబాదు దక్కన్

విడిలు

తరగతి తెనుగు సనాతన ధర్మము. ... ము శాస్త్రిమందలి అన్ని పాఠశాలలోను చదువబడుచున్న అత్యుత్తమ వేదాంత గ్రంధము.　　వెల. 1-0-0
సనాతన ధర్మ దీపిక ,, 0-1-0
హారలాలు (చిత్రకథలు) ,, 1-0-0

ములుగు వెంకటరమణయ్య,

ఖమ్మంమెట్టు (నిజాం).

రెడ్డికుల నిర్ణయచంద్రిక.

ఆంధ్రభాషా పోషకులును గోలకొండసంస్థానాధీశ్వరులునగు శ్రీ రాజారామేశ్వరరావు బహద్దరుగారి బహుధనము వ్యయముచేసి శ్రీమాన్ శేషాద్రి రమణ కవులు శతావధానులు శ్రీమాన్ పెద్దమందడి వెంకటకృష్ణ కవి, మరికొందరి విద్వద్గ్రంథములతో విరిధాధారములతో రెడ్డిరుల చరిత్రమునకు సంబంధించిన విషయములను నిర్ణయించి వ్రాయించిన గ్రంథము ముద్రితము మున్నది. వలయువారలకీగ్రంథము వి.పి. ద్వారా పంపబడును.

గోలకొండ ప్రెస్

త్రూపు బజారు,

హైద్రాబాదు దక్కన్.

ఉచితము

జడకంటె రామాయణము. వెల ౧-౦-౦
గ్రంథాలయోద్యమము. ,, ౨ ,,

ఈ శాస్త్రములు ఒక అణా తపాల బిళ్ల పంపువారికి ఉచితముగ పంపబడును. కొన్ని ప్రతులు మిగిలియున్నవి త్వరపడుడు.

గోలకొండ ప్రెస్

హైద్రాబాదు.

జ్యోతిషశాస్త్ర మహిమ

జ్యోతిశశాస్త్ర పండితులగు రఘునాథరావుగారు ముషీరాబాద్ కార్యాలయము యెదుటనున్న సనాతనధర్మ సంస్థయందు ప్రతిదినము ఉదయము ౮ గం. నుండి ౧౦ గం. వరకును, సాయంత్రము ౧ గం. నుండి ౬ గం. వరకును జ్యోతిష విషయములు తెలుపగలరు. జాతక ఫలములు, ఇతర వివరములు తెలిసికొనగోరువారు వారి దర్శించి తెలుసుకొనవచ్చును.

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక

[illegible] హైదరాబాదు, దక్కను.
[illegible] చందా రు. ౭-౦-౦
[illegible] ,, ,, ౩-౮-౦
పత్రిక ౦-౧-౪

Printe1 and Published by S. [illegible] Reddy at the Golkonda Press, Troop Bazar, Hyderabad Dn.